క్లుప్తంగా

నేడు వైఎస్సార్ సీపీ శ్రేణుల సమావేశం

కనిగిరిరూరల్: మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన రైతు పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నేడు మంగళవారం ఉదయం 9:30 గంటలకు కనిగిరి పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నామని ఆ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని మద్దతుగా రేపు పొదిలికి మాజీ సీఎం జగన్ రానున్నారని, అందుకు ప్రతి కార్యకర్త, నాయకులు, రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రకటనలో కోరారు.

నారాయణస్వామి ఆదాయం రూ.2.38 లక్షలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి వారి ఆలయానికి ఆదివారం రూ.2.38 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈఓ ఎస్‌జీఆర్ నరసింహబాబు సోమవారం తెలిపారు. స్వామివారి దర్శనం టిక్కెట్ల అమ్మకం ద్వారా రూ.1,16,718, లడ్డు ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.37,120, ఆలయం వద్ద నిర్వహిస్తున్న శాశ్వత అన్నదానం పథకం నిర్వహణకు విరాళాలుగా రూ.59,260, పంచామృతాభిషేకానికి రూ.22,064, స్వామివారికి శ్రీపాద కానుకల ద్వారా రూ.3 వేలు వచ్చినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు పాల్గొన్నారు.

భూములు ఆక్రమిస్తే చర్యలు

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వ భూములు ఆక్రమించి సాగుచేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ పొన్నరుసు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని వీరనాంచీపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వేనంబర్ 58లో 100.45 ఎకరాలు జీజీపీ భూమి ఉందన్నారు. అదేవిధంగా సర్వేనంబర్ 1లో 370.70 ఎకరాలు, సర్వేనంబర్ 2లో 26.93 ఎకరాలు, సర్వేనంబర్ 27లో 10.28 ఎకరాలు, సర్వేన ంబర్ 31లో 35.80 ఎకరాలు, సర్వేనంబర్ 32లో 24.20 ఎకరాలు జీజీపీ భూమి ఉందన్నారు. వీటిలో కొన్ని ప్రాంతల్లో గుర్తుతెలియనివారు చెట్లు తొలగించి సాగుచేసేందుకు యత్నిస్తున్నారని ఇది ప్రభుత్వ భూమి అన్నారు. ఈసందర్భంగా వీఆర్‌ఓ తిరుపతయ్య చేత ఆయా భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయించారు.



టంగుటూరులో తిరస్కరణకు గురైన పొగాకు బేళ్లను వెనక్కి తీసుకుపోతున్న రైతులు



టంగుటూరు పొగాకు వేలం కేంద్రం

ధర దక్కేనా.. వ్యధ తీరేనా!

- మందకొడిగా పొగాకు కొనుగోళ్లు
- గతంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపిన జగన్
- వేలంలో పాల్గొనని కంపెనీలు
- నష్టాలు తప్పవంటున్న రైతులు

టంగుటూరు: కూటమి ప్రభుత్వంలో పొగాకు రైతు పూర్తిగా నష్టపోయాడు. సరైన గిట్టుబాటు ధర అందక మా పాలిట పగాకుగా తయారైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. అంతేకాదు ఈ ప్రభుత్వంలో ఏ పంటకూ సరైన ధర లేక రైతులు నష్టాల పాలయ్యామని బాహాటంగానే ప్రభుత్వం మీద దుమ్మెత్తిపోస్తున్నారు. పొగాకు రైతులు తాము పండించిన పొగాకును కొనేవారు లేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. వేలం ప్రారంభమై 50 రోజులు అవుతున్నా సగం కూడా కొనుగోలు చేయలేదంటే రైతుల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతోంది. 2024–25 పంట కాలానికి గతంలో కంటే పొలం కౌలు, బ్యార్నీ లీజు, కూలీల ఖర్చు అధికంగా పెరిగింది. దాంతోపాటుగా దిగుబడి కూడా తగ్గింది. ఒక్కో బ్యార్నీకి రూ. 5 లక్షల వరకు నష్టం వచ్చే అవకాశం ఉంది. పొగాకు ధరలు గత సంవత్సరం కంటే కేజీ రూ. 100 తక్కువకు కొంటున్నారు. ఇలాగే రెండేళ్ల క్రితం మార్కెట్ పరిస్థితి బాగోలేకపోతే అప్పటి సీఎం జగన్ మోహన్‌రెడ్డి మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి పొగాకు రైతులను ఆదుకున్నారు. జిల్లా యంత్రాంగం, పొగాకు బోర్డు అధికారులు, కూటమి ప్రభుత్వం పొగాకు రైతుల పట్ల తమకేమీ సంబంధం లేదనట్లుగా వ్యవహరిస్తోంది. జిల్లాలో 29,885 రైతులు, 24,130 బ్యార్నీలు, 57,767 హెక్టార్లల్లో పొగాకు సాగుకు బోర్డు అనుమతించింది.

లోగ్రేడు వైపు కన్నెత్తి చూడని దుస్థితి ..

వేలానికి రైతులు తీసుకొచ్చిన పొగాకు బేళ్లల్లో హైగ్రేడ్ పొగాకును మాత్రమే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారే తప్పా లో గ్రేడ్ పొగాకైన పచ్చ, మాడు, ఆరో నంబరు రకాల బేళ్ల వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో రోజుకూ జిల్లాలోని ఒక్కో వేలం కేంద్రంలో వందల సంఖ్యలో బేళ్లు తిరస్కరణకు గురవుతున్నాయి.

అక్రమ కొనుగోళ్లు సాగుతూనే ఉన్నాయి..

జిల్లాలో అధికంగా టంగుటూరు కేంద్రంగా పొగాకు అక్రమ కొనుగోళ్లు సాగుతున్నా ఇటు బోర్డు అధికారులు, అటు విజిలెన్స్ అధికారులు పట్టించుకోవడం లేదు. పొగాకు వ్యాపారులకు కొమ్ముకాస్తున్నారు. ముఖ్యంగా పొగాకు కంపెనీ యజమానులు పగలు బోర్డు వేలంలో పాల్గొని తూతూమాత్రంగా కొనుగోళ్లు నిర్వహిస్తున్నారు. అయితే వ్యాపారులు బోర్డుకు రుసుం ఎగనామం పెట్టడానికి దళారీ వ్యవస్థ ద్వారా శీతల గిడ్డంగుల్లో రైతుల వద్ద నుంచి రాత్రిళ్లు అక్రమంగా పొగాకు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారు. బోర్డు లాట్ నంబర్లను ఆ పొగాకు చెక్కులకు జతపరిచి ఎగుమతులు చేస్తూ కోట్లు ఆర్జిస్తున్నారు. దీనిపై అధికారులకు సమాచారం ఉన్నా పట్టించుకోవడం లేదు.

ఏస్‌బీఎస్ రీజియన్ పరిధిలో..

వేలం కేంద్రం	సాగు చేసిన విస్తీర్ణం (హెక్టార్లు)	బోర్డు అనుమతి ఇచ్చింది (మిలియన్ల కేజీలల్లో)	రైతులు పండించింది (మిలియన్ల కేజీలల్లో)
ఒంగోలు–1	10802.50	11.81	19.30
ఒంగోలు–2	5917.00	9.24	14
టంగుటూరు	8911.00	11.97	16.50
కొండపి	10369.00	12.10	18.90
వెల్లంపల్లి	8023.00	9.99	16

ఈ ఏడాది నష్టాలే మిగులుతాయి..



లీజుకు రెండు బ్యార్నీలకు 20 ఎకరాల్లో పొగాకు సాగు చేస్తున్నా. ఒక్కో ఏకరానికి రూ. 1 ఒక లక్ష పెట్టుబడి పెట్టాం. ఒక్కో బ్యార్నీకి రూ. 2.50 లక్షలు కౌలుకు తీసుకున్నాం. గతేడాది క్వింటా రూ. 36 వేలు పైనే కొనుగోలు చేశారు. ఈ ఏడాది క్వింటా పొగాకు రూ. 28 వేలకు కొంటున్నారు. అసలు లోగ్రేడు పొగాకు వైపు కన్నెత్తి చూడటం లేదు.

– కొత్తపల్లి శ్రీనివాసులు, జమ్ములపాలెం

నాణ్యమైన పొగాకు బేళ్లే వేలానికి తీసుకురావాలి..



రైతులు వేలానికి నాణ్యమైన పొగాకు బేళ్లే తీసుకురావాలి. ఒక్కో పొగాకు బేళ్ల 150 కేజీలు మించకుండా ఉండాలి. అలాగే కంపెనీ ప్రతినిధులకు కేవలం మేలిమి రకం పొగాకు కొనుగోళ్లకు ఆర్డర్లు వచ్చాయి. వారికి ఆర్డర్లు రాగానే మచ్చ, మాడు రకాలు, లోగ్రేడు పొగాకు కొనుగోలు చేస్తారు. అక్రమ కొనుగోలు వివరాలు పొగాకు బోర్డు వారికి సమాచారం ఇస్తే అరికడతాం. కేసులు పెట్టి, లైసెన్స్ రద్దు చేస్తాం.

– ఏ శ్రీనివాసరావు, వేలం నిర్వహణాధికారి, టంగుటూరు

జగనన్న పొదిలి పర్యటన విజయవంతం చేద్దాం



ఆదిమూలపు సురేష్

సింగరాయకొండ: పొగాకు పంటకు గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతుల కష్టాలను స్వయంగా తెలుసుకునేందుకు వస్తున్న వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పొదిలి పొగాకు వేలం కేంద్రం పర్యటనను జయప్రదం చేయాలని నియోజకవర్గ ప్రజలకు, రైతాంగానికి, పార్టీ శ్రేణులకు నియోజకవర్గ ఇన్‌చార్జి, పీఏసీ సభ్యుడు, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. నేడు రాష్ట్రంలో ముఖ్యంగా పొగాకు రైతులు గిట్టుబాటు ధర లేక ఆర్థికంగా నష్టపోతూ అప్పులపాలై ఆత్మహత్యలే శరణ్యమని అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం చోద్యం చూస్తుందే తప్ప రైతులను ఆదుకునేందుకు ఎటువంటి చర్యలు చేపట్టకుండా పట్టిపట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. నేడు పొగాకు రైతు నష్టపోతుండగా ఇప్పటికే మిరప, శనగ, కంది, వరి రైతులు కూడా ఆర్థికంగా నష్టపోయారని, మిర్చి రైతులు ఆందోళన చేసినప్పటికి కూటమి ప్రభుత్వ పెద్దలకు కనికరం కలగలేదని విమర్శించారు. రైతులకు న్యాయం చేసేందుకు ఈనెల 28వ తేదీ బుధవారం ఉదయం 9.30 గంటలకు పొదిలి వస్తున్న జగనన్నకు నియోజకవర్గ ప్రజలు అఖండ స్వాగతం పలికి సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు. కావున ఆరు మండలాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ పదవులు పొందిన వారు, ప్రజలు, రైతులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వివరించారు.

ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యానికి మంచిది



టంగుటూరు: ఉత్పత్తులను విక్రయిస్తున్న అధికారులు



కూరగాయలు కొనుగోలు చేస్తున్న ఏపీఎం గోపీనాథ్

కొండపి: ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యానికి మంచిదని యూనిట్ ఇన్‌చార్జి రంజిత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలను ప్రకృతి వ్యవసాయ సిబ్బంది విక్రయించారు. ఈ సందర్భంగా రంజిత్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంతో పండించిన కూరగాయలను అమ్మడం ద్వారా రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని, ఇది ఆరోగ్యకరమైన ఆహారం అందించడానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏపీఎం గోపినాథ్, ఎస్‌జీహెచ్ సభ్యులు, ఐసీఆర్‌పిలు జ్యోత్స్న, మాలకొండయ్య, గౌతమి, తిరుమల, విజయలక్ష్మి, మాధవ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులతో మేలు

టంగుటూరు: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ప్రకృతి వ్యవసాయ అధికారి వెంకట్రావు పేర్కొన్నారు. సోమవారం మండలం కార్యాలయాల వద్ద సేంద్రియ పద్ధతుల ద్వారా పండించిన ఉత్పత్తుల స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం సుభాషిణి, ఏవో స్వర్ణలత సహకారంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులు ఆకుకూరలు, కూరగాయలు ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఐసీఆర్‌పిలు పద్మావతి, హరిత, శ్రుతి, జ్యోత్స్న, త్రివేణి, రమాదేవి, సుజాత, కవిత, మరియమ్మ పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించకపోవడం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ తిరుపతిరెడ్డి

వెలిగండ్ల(కనిగిరిరూరల్): అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపీపీ డాక్టర్ ఎర్రబోయిన భారతి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ కార్యక్రమాల్లో ఆయా పంచాయతీలో ఉన్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలను పిలవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పిల్లలను ప్రైవేటుకు పంపించే బదులు మీ పిల్లల్ని కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ఆదర్శంగా ఉంటుందని ఎంపీటీసీ పాప బత్తి నాగేశ్వరావు సూచించారు. కందుల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి ప్రోటోకాల్ పాటించడం లేదని సమావేశం సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో పలువురు అధికారులు తమ ప్రగతిని చదివి వినిపించారు. కార్యక్రమంలో షేక్ మహబూబ్ బాషా, వైస్ ఎంపీపీ తాతపూడి మేరీ పుష్ప, ఏవో రంగా కృష్ణ, సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం వేతనాలు చెల్లించాలి



ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

లింగసముద్రం: ఉపాధిహామీ పథకంలో అధికారులు ఇచ్చిన కొలతల ప్రకారం పనిచేసిన కూలీలకు వేతనాలు చెల్లించాలని ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు చెప్పారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లు, హౌసింగ్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పక్కా గృహాలు నిర్మించుకుంటున్న వారికి స్టేజీల వారీగా 90 రోజుల్లో పేమెంట్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకంలో క్షేత్రస్థాయిలో ప్రతి కుటుంబానికి పని కల్పించాలన్నారు. ఉపాధి హామీ పథకంలో ఒకరికి బదులు మరొకరు పనికి రాకూడదని, బోగస్ మస్టర్లు వేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా పైలట్ డే వేడుకలు



పొన్నలూరులో కేక్ కట్ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పొన్నలూరు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో సోమవారం జాతీయ పైలట్ డే వేడుకలను ఆరోగ్య, 108 సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు కృష్ణచైతన్య, రవికిరణ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు, గ్రామాల్లో అనారోగ్యంతో ఉన్న వారికి చికిత్స అందించడానికి 108 పైలెట్లు కృషి అభినందనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పల్లపోతు ప్రసాద్, మండవ ప్రసాద్, పల్లపోతు వెంకట్రావు, 108 సిబ్బంది వాసు, నాగబాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



హెచ్‌ఎం పాడులో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పీసీ పల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జెఫన్యా

రైతు పోరుబాట విజయవంతం చేయాలి

పీసీపల్లి: పొగాకు రైతుల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి తలపెట్టిన పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల ఎంపీపీ ఏ జఫన్యా పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాల మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓకే రెడ్డి మాట్లాడుతూ జగనన్న 28న పొదిలికి రానున్నారని తెలిపారు. మాయ మాటలు చెప్పి కూటమి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందన్నారు. ఎంపీటీసీ సభ్యుడు భూమిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది సాగు చేయడానికి కూడా పెట్టుబడి లేక చాలా మంది వ్యవసాయం వదిలేసి ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు గుంటగాని భాస్కర్, సర్పంచులు మూలె రాజశేఖర రెడ్డి, పరిమి వెంకట్రావు, షేక్ నజీర్ బాషా, నాయకులు పరుచూరి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి కోండ్రు నరసింహం, గుజ్జుల బాలి నరసింహారెడ్డి, వీరపనేని చెన్నయ్య, కరణం మహాలక్ష్మయ్య, నరసింహారెడ్డి, ఓబుల్ రెడ్డి, నాగేశ్వరరావు, పులి రవి, నడికొట్టు వెంకటరెడ్డి, రమణారెడ్డి, టీ మహేష్, అత్యాల ఇస్సాక్, కృష్ణ, వెంకటేష్, దివ్య, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరులో..

పొన్నలూరు: రాష్ట్రంలోని రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న బుధవారం మాజీ సీఎం జగన్ ఆధ్వర్యంలో పొదిలి పొగాకు బోర్డు దగ్గర తలపెట్టిన జగనన్న రైతు పోరుబాటను విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుద్దుగుంట మల్లికార్జునరెడ్డి, జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. పొన్నలూరులో సోమవారం మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యా నిర్వాహణ కార్యదర్శి కాటా మాధవరావు, నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షుడు పల్నాటి వెంకటేశ్వర రెడ్డి పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమంతునిపాడులో..

హనుమంతునిపాడు: పొదిలిలో జరగబోయే మాజీ సీఎం జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ, పార్టీ సీనియర నాయకులు గాయం బలరామిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం వేర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపొగు గురుప్రసాదు, మండల రైతు సంఘ అధ్యక్షులు శ్యామల సాంబిరెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షుడు కస్తాల బాలాజీ, ఎంపీటీసీ రుద్రపాటి రాజు, ఎంపీటీసీ టీ తిరుపతరెడ్డి, సర్పంచ్‌లు కలుకూరి చిన్న, ఆలా శివ, కొటికల లింగేశ్వరావు, బీసీ నాయకులు కే వెంకటకాశయ్య, గుంటక రమణారెడ్డి, నాగార్జున రెడ్డి, మాజీ సర్పంచ్ కాటం రాజు, వెలుగొండయ్య, ఇట్టెం కృష్ణ, జయన్న, వెంకటేశ్వర్లు, దానియేలు, కొండపురెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, డీలర్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ గొబ్బిల శ్రీను, రాఘవరెడ్డి, రమణయ్య తదితులు ఉన్నారు.

వెలిగండ్లలో..


వెలిగండ్ల(కనిగిరి రూరల్): పొదిలిలో మాజీ సీఎం జగన్ చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు, జిల్లా జెడ్పీటీసీ సంఘం అధ్యక్షుడు తిరుపతిరెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. మండలంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ గుజ్జుల వెంకటరెడ్డి, వెలిగండ్ల సర్పంచ్‌లు తాతపూడి సురేష్‌బాబు, శ్యామల కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కాకర్ల వెంకటేశ్వర్లు, పోలా సుబ్రమణ్యం, చిలకల నారాయణరెడ్డి, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నాయకులు, కార్యకర్తలు తరలి రావాలి..


కనిగిరిరూరల్: పొగాకు రైతుకు అండగా ఈనెల 28న పొదిలి పొగాకు వేలం కేంద్రానికి వస్తున్న జగనన్న రైతు పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పొగాకు కేజీ ధర రూ.360 వరకూ ధర వస్తే నేడు రూ.200 నుంచి రూ. 280 మాత్రమే ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి రైతులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

మర్రిపూడి: జగనన్న పోరుబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఇసుకొల్లు సుబ్బారెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పొగాకు రైతులపై కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ 28న పొదిలిలోని పొగాకు బోర్డు వద్ద ఆందోళన చేపట్టనున్న నేపథ్యంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.


పామూరు: పొగాకు రైతుల కష్టాలు తెలుసుకునేందుకు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జగనన్న తలపెట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం కార్యదర్శి గట్లా విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు.



మాట్లాడుతున్న జిల్లా అధికార ప్రతినిధి ఆదినారాయణ రెడ్డి



పొన్నలూరులో మాట్లాడుతున్న మండల కన్వీనర్ మల్లికార్జునరెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు తిరుపతిరెడ్డి


యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగా చేస్తున్న ఎంపీడీవో రమణమూర్తి

జరుగుమల్లి(సింగరాయకొండ): యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీవో రమణమూర్తి అన్నారు. జరుగుమల్లి ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉదయం యోగాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 21వ తేదీ యోగా డే సందర్భంగా యోగాపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంఈవో బీ నాగేంద్రవదన్, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరోనాపై అప్రమత్తత అవసరం



స్కానర్‌లు పంపిణీ చేస్తున్న డాక్టర్ సందీప్

హనుమంతునిపాడు: ప్రస్తుతం కరోనా కేసులు పెరుగుతున్న సందర్భంగా గ్రామాలోని ఆరోగ్య, హెల్త్ క్లినిక్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సందీప్ కుమార్ అన్నారు. సోమవారం ఆరోగ్య కార్యకర్తలకు సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిబ్బంది కరోనాపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించేలా చూడాలన్నారు. అనంతరం ఏఎన్ ఎంలకు స్కానర్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ కేవీ చెన్నయ్య, సూపర్ వైజర్‌లు బాలుడు, పద్మావతి సిబ్బంది పాల్గొన్నారు.

5వ రౌండ్ పొగాకు వేలం ప్రారంభం



వేలం నిర్వహిస్తున్న అధికారి సునీల్‌కుమార్

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నుంచి 5 రౌండ్ పొగాకు వేలం ప్రారంభమైందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలను సలహాలు చేశారు. బ్యారన్‌కు 2 బేళ్ల చొప్పున అన్యపదార్థాలు లేకుండా చూసుకోవాలన్నారు. బేళ్ల కాటా 150 కేజీలకు మించరాదన్నారు. క్లస్టర్ పరిధిలోని అయ్యవారిపాలెం, తంగేళ్ల, జాల్లపాలెం, పీరాపురం జువ్విగుంట గ్రామాలకు చెందిన రైతులు 751 బేళ్లను వేలానికి తీసుకురాగా 628 బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారుల వివిధ కారణాలతో 123 బేళ్లను తిరస్కరించారు. పొగాకు గరిష్ట ధర కేజీ రూ.280, కనిష్ట ధర కేజీ రూ.200, సరాసరి ధర కేజీ రూ 239.17గా నమోదైంది. వేలంలో 19 కంపెనీలకు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సరాసరి రూ. 255.13 పలికింది. కమ్మవారిపాలెం, కట్టుబడిపాలెం గ్రామాలకి చెందిన రైతులు 433 బేళ్లను వేలాని తీసుకురాగా వాటిలో 379 కొనుగోలు జరగగా, 54 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. గరిష్ట ధర రూ. 280 పలకగా, కనిష్ట ధర రూ. 205 పలకగా, సరాసరి రూ. 255. 13 ధర పలికింది. ఈ వేలంలో మొత్తం 23 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు.